RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, మే 26, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 36 | పేజీలు: 8 | వెల : రూ.1

## జూన్ 1 నుంచి జులై 12 వరకు సుప్రీంకోర్టుకు వేసవి సెలవులు



న్యూఢిల్లీ : జూన్ 1 నుంచి జులై 12 వరకు సుప్రీం కోర్టుకు వేసవి సెలవులు ప్రకటించారు. సెలవుల్లో రోజుకు 4 బెంచ్లు పనిచేస్తాయంటూ నోటిఫికేషన్ విడుదల చేసింది సుప్రీంకోర్టు. సెలవుల్లో అత్యవసర కేసులను 4 బెంచ్లు విచారించనున్నాయి. కోర్టు పాక్షికంగా పనిచేసే రోజుల్లో బెంచ్ల షెడ్యూల్ సుప్రీంకోర్టు రిజిస్ట్రీ విడుదల చేసింది,

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం

### "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్రలో ఎన్. రాంచందర్ రావు ఫైర్.



హైద్రాబాద్ (పరిగి) మే 25 : తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ చేపట్టిన "రైతు గోస – బీజేపీ భరోసా" యాత్ర నేడు పరిగిలో కొనసాగింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పరిగి వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని (కులకచర్ల కేంద్రం) స్వయంగా సందర్శించింది. అక్కడ ఉన్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో, ఎక్కడైతే కొనుగోళ్లు సజావుగా జరగడం లేదో ఆయా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాం. రెండు నెలల క్రితమే మా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (CS) ని, వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించి, కొనుగోళ్లు సకాలంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రాష్ట్రంలోని దాదాపు ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. రైతులు గత 10–15 రోజులుగా లారీలు ఎప్పుడు వస్తాయో, తమ ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని వేచిచూస్తున్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనెసంచులు లేక, లారీలు రాక, తూకాలు సకాలంలో కాక రైతాంగం తీవ్ర అల్లాడిపోతోంది. మొదట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. అదే ఉద్దేశంతో ఇవాళ 'రైతు గోస – బీజేపీ భరోసా' యాత్రలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ నాయకుల బృందమంతా సందర్శించాం. అయితే బీజేపీ బృందం పర్యటిస్తుందనే సమాచారంతో నిన్న రాత్రికి రాత్రే ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడి రైతులను బెదిరించి, సంచులను నింపి, ఎట్లా పడితే అట్లా మిల్లర్ల వద్దకు తరలించింది. ఇంకా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరపకుండానే, అధికారులు ధాన్యం కొనుగోలు చేసేశామంటూ అబద్ధాలు చెప్పడం దారుణం. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటలకే ట్రాక్టర్లలో గోనె సంచులు తీసుకొచ్చి రైతుల ధాన్యాన్ని నింపి మిల్లర్లకు తరలించామని రైతులే స్వయంగా మాకు చెబుతున్నారు. కేవలం

(మిగతా 2వ పేజీలో)



# మెట్రోకు రీ ఫైనాన్స్

హైదరాబాద్ మే 25, ( వాయిస్ టుడే ) హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (IRFC) ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఐఆర్ఎఫ్సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్సీ, ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



### సాగు, తాగునీటి అవసరాలపై సమన్వయం.. తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రాజెక్టుల రూపకల్పన: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# తెలంగాణకు వర్ష సూచన.. చల్లబడనున్న వాతావరణం!

తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఎండల తీవ్రతతో ఇబ్బంది పడుతున్న వారికి ఇది నిజంగా ఊరటనిచ్చే వార్త. నైరుతి రుతుపవనాలు వేగం పుంజుకుని, మే 26 నాటికి కేరళ తీరాన్ని తాకనున్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీనివల్ల రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**తెలంగాణలో తగ్గుతున్న ఎండల తీవ్రత**

గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఎండలు, వడగాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే ఇప్పుడు వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు కేరళ చేరుకోగానే, అక్కడి నుండి అవి వేగంగా ముందుకు కదిలి జూన్ మొదటి వారంలోనే తెలంగాణను పలకరించే ఛాన్స్ ఉంది. ఈ మార్పుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు తగ్గి, వాతావరణం చల్లబడనుంది. మే 26 నుంచి 29 మధ్య రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా జూన్ ఆరంభంలో రావాల్సిన రుతుపవనాలు ముందుగానే రావడం వ్యవసాయ రంగానికి సానుకూల అంశం. ఖరీఫ్ సాగు పనులకు సిద్ధమవుతున్న రైతులకు ఈ వర్షాలు ఎంతో మేలు చేయనున్నాయి. రానున్న రోజుల్లో గాలిలో తేమ పెరిగి, ఉక్కపోత నుంచి ఉపశమనం లభించనుంది.








## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్

### 119 నియోజకవర్గాల్లో మహిళా శక్తి సూపర్ బజార్లు.. ప్రతి మండలంలో రైస్ మిల్లులు, గిడ్డంగుల ఏర్పాటు

హైదరాబాద్, మే 25 (వాయిస్ టుడే): రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 'ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు' ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మండలంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గిడ్డంగులు, సరుకు రవాణా కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న 8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాలకు సచివాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం, మహిళల ఆదాయ వనరులు పెంచేందుకు కార్పొరేట్ స్థాయి వ్యాపార అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు సున్నా వడ్డీ రుణాల అనుసంధానం కొనసాగుతుందని తెలిపారు. మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు కేటాయించి అద్దె రూపంలో నెలకు రూ.70 వేల వరకు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. జూన్ 5న మరో 553 బస్సులను మహిళా సంఘాలకు అందజేయనున్నట్లు చెప్పారు. వ్యాపార రంగంలో మహిళలు మరింతగా రాణించేందుకు వీ-హబ్ ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

మంగళవారం, మే 26, 2026

# సాగు, తాగునీటి అవసరాలపై సమన్వయం..

# తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రాజెక్టుల రూపకల్పన

### : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, మే 25 (వాయిస్ టుడే): కృష్ణా జలాల వినియోగం, సాగు మరియు తాగునీటి అవసరాల అంశాలపై తెలంగాణ--కర్ణాటక రాష్ట్రాల మధ్య సానుకూల వాతావరణంలో విస్తృత స్థాయి చర్చలు జరిగాయని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉభయ రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కర్ణాటక చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్. బోసురాజుతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, ఎంపీలు జి. కుమార్ నాయక్, మల్లు రవి, పలువురు ఎమ్మెల్యేలు, ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కృష్ణా జలాల సమన్యాయ వినియోగం, భవిష్యత్ తాగునీటి మరియు సాగునీటి అవసరాలపై పరస్పర అవగాహనతో చర్చలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రాజెక్టుల రూపకల్పన ఉండాలని కర్ణాటక ప్రతినిధులకు స్పష్టంగా వివరించినట్లు చెప్పారు. కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై కూడా విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు. తెలంగాణ సాగునీటి హక్కులు, భవిష్యత్ నీటి అవసరాల పరిరక్షణ, రాష్ట్ర హక్కులను కాపాడే విధానాలపై ప్రాథమిక స్థాయిలో చర్చలు జరిగాయని తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా ప్రతిపాదనలు రూపొందించి కర్ణాటక ప్రభుత్వానికి వివరించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తూ చర్చలు జరిపామని, రెండు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరే విధంగా కృష్ణా జలాల వినియోగంపై ముందుకు సాగాలని నిర్ణయించినట్లు చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య జరిగిన చర్చల వివరాలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి నివేదించి, రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# నీది మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్.. రేవంత్‌రెడ్డిపై హరీశ్ నిప్పులు

**ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన హరీశ్‌రావు**

**రోహిణి కార్తె వచ్చినా ధాన్యం ఇప్పటికీ కళ్లాల్లోనే ఉందని ఆవేదన**

**రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్**



తెలంగాణలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందగించిందని, ఐకేపీ సెంటర్లలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన ఆయన, వరి ధాన్యాన్ని పరిశీలించి అక్కడి రైతుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. రైతులకు సాగునీరు, కరెంట్, యూరియా అందించడం దగ్గరి నుంచి పండిన పంటను సేకరించే వరకు ప్రభుత్వం ప్రతి దశలోనూ పూర్తిగా ఫెయిల్ అయ్యిందని హరీశ్ రావు విమర్శించారు. రోహిణి కార్తె ప్రవేశించినా సరే, ఇప్పటికీ ధాన్యం కళ్లాల్లోనే ఉండిపోవడం, రైతులు ఎండనక వాననక అరిగోస పడటం రాష్ట్ర చరిత్రలో ముందెన్నడూ చూడలేదన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "మొన్నేమో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని చెప్పి, ఇప్పుడు కేవలం 70 లక్షల మెట్రిక్ టన్నులే కొంటాం అనడం ఎంతవరకు సబబు? రాష్ట్రంలో కోటి మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే.. మిగిలిన 30 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలి?" అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం ఆపి, వారి మెడలు వంచైనా సరే ధాన్యం సేకరించాలని డిమాండ్ చేశారు. "తాలు పెడితే తోలు తీస్తా" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో సిద్దిపేట నియోజకవర్గంలోనే క్వింటాల్‌కు ఏకంగా 5 కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని, ఈ జాప్యం వల్ల వరి కుప్పలపైనే గుండెలు బాదుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ధాన్యాన్ని 'మిషన్ మోడ్'లో కొంటున్నామనే సీఎం వ్యాఖ్యలను తిప్పికొడుతూ.. ఇది మిషన్ మోడ్ కాదు, పూర్తిగా 'కమీషన్ మోడ్' అని ఆరోపించారు. నిన్న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ధాన్యం కొనుగోలుపై స్పష్టమైన నిర్ణయం వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. 45 రోజుల్లో రైతుబంధు నిధులు వేస్తామని దేవుడి మీద ఒట్టు వేసి, 60 రోజులు గడిచినా వేయకుండా మాట తప్పారని, రేవంత్ రెడ్డి కేవలం ఒక "పేపర్ టైగర్" మాత్రమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి తన ఢిల్లీ ట్రిప్పులను పక్కనబెట్టి, కళ్లాల్లో ఉన్న వడ్లను తరలించడానికి లారీల ట్రిప్పులను పెంచాలని హితవు పలికారు. రాజకీయ విమర్శలు పక్కనబెట్టి రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని హరీశ్ రావు హెచ్చరించారు. ఒకటి రెండు రోజుల్లో కొనుగోళ్లలో మార్పు రాకపోతే, స్వయంగా తానే సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నాకు దిగుతానని స్పష్టం చేశారు. అలాగే వేలాది మంది రైతులతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు.

# హైదరాబాద్ మెట్రోకు భారీ ఊరట.. 13,600 కోట్ల రుణాల రీఫైనాన్స్!

**ఐఆర్ఎఫ్‌సీతో రూ.13,600 కోట్ల భారీ డీల్**

**20 ఏళ్ల పాటు చెల్లింపుల వెసులుబాటు**

**ప్రభుత్వానికే మెట్రో 100 శాతం వాటా**

**నగరంలో మరింత పెరగనున్న మెట్రో విస్తరణ**



హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


# స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు టీజీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్..

# కేంద్ర ఆర్డీఎస్ఎస్ పథకంలోకి తెలంగాణ!

**గృహ, వాణిజ్య, పారిశ్రామిక**
**కేటగిరీలన్నింటికీ దశలవారీగా స్మార్ట్ మీటర్లు**

**వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల నుంచి మినహాయింపు**

**మీటర్ల ఖర్చును భరించనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**



తెలంగాణ విద్యుత్ రంగంలో ఒక కీలకమైన మార్పుకు రేవంత్‌రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఆర్డీఎస్ఎస్' (రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) పథకంలో చేరేందుకు రాష్ట్ర కేబినెట్ అధికారికంగా ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయి. అయితే, రైతాంగానికి ఊరటనిస్తూ వ్యవసాయ కనెక్షన్లకు ఈ స్మార్ట్ మీటర్ల నుంచి పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. మిగిలిన గృహ, వాణిజ్య, పారిశ్రామిక కేటగిరీలన్నింటికీ దశలవారీగా ఈ అధునాతన మీటర్లను అమర్చనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఈ పథకానికి సంబంధించి త్రైపాక్షిక ఒప్పందం జరిగినప్పటికీ, అప్పట్లో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం డిస్కంల (విద్యుత్ పంపిణీ సంస్థల) నష్టాలను తగ్గించడం, పారదర్శక బిల్లింగ్ వ్యవస్థను తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ స్మార్ట్ మీటర్ల కొనుగోలు, ఏర్పాటుకు అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తాయని.. వినియోగదారులపై ఎలాంటి అదనపు భారం పడబోదని అధికారులు స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ అనేది సాధారణ మీటర్ లాంటిది కాదు. ఇది ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (×శీ) సాంకేతికతతో పనిచేసే ఒక అధునాతన డిజిటల్ పరికరం. ఇది మీ ఇంట్లోని విద్యుత్ వినియోగ వివరాలను ఎప్పటికప్పుడు నేరుగా డిస్కంల సర్వర్లకు చేరవేస్తుంది. దీనివల్ల ప్రతి నెల మీటర్ రీడర్ మీ ఇంటికి రావాల్సిన అవసరం ఉండదు. మానవ తప్పిదాల వల్ల వచ్చే తప్పుడు, భారీ బిల్లుల ఇబ్బందులు వినియోగదారులకు తప్పుతాయి. వినియోగదారులు ఒక ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా తమ ఇంట్లో రోజువారీ విద్యుత్ వినియోగం ఎంత ఉందో ట్రాక్ చేసుకోవచ్చు. ఎక్కడ పవర్ వేస్ట్ అవుతుందో గమనించి నియంత్రించుకోవచ్చు. ఏ ప్రాంతంలో లోడ్ ఎక్కువగా ఉందో కచ్చితమైన డేటా దొరకడం వల్ల లో-వోల్టేజ్ సమస్యలు, అకస్మాత్తు విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయి. అలాగే విద్యుత్ దొంగతనాలను, లైన్ లాసెస్ ను డిస్కంలు సులభంగా గుర్తించగలవు. ప్రస్తుతానికైతే ఈ స్మార్ట్ మీటర్లను మనం వాడుతున్న సాధారణ 'పోస్ట్‌పెయిడ్' (నెలంతా వాడాక బిల్లు కట్టే) విధానంలోనే అమలు చేయనున్నారు. అయితే భవిష్యత్తులో విద్యుత్ సంస్థల ఆర్థిక బకాయిలను అదుపు చేయడానికి, మొబైల్ రీఛార్జ్ తరహాలోనే 'ప్రీపెయిడ్' (ముందుగా డబ్బులు రీచార్జ్ చేసుకుని విద్యుత్ వాడుకునే) విధానాన్ని కూడా తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆఫీసులు, స్థానిక సంస్థల విద్యుత్ వినియోగం కూడా ఈ డిజిటల్ నిఘా పరిధిలోకి రానుండటంతో బకాయిల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని నిపుణులు భావిస్తున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం

బీజేపీ నాయకుల బృందం వస్తోందనే భయంతోనే.. ప్రభుత్వ యంత్రాంగం కళు ్లగప్పేలా కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నట్లుగా ఇక్కడ డ్రామాలు ఆడుతోంది. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలి. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యానికి మౌలిక వసతులు కల్పించి, వేగంగా కొనుగోళ్లు జరపాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్

నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. మహిళల అభివృద్ధే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పునాదని పేర్కొంటూ, 2034 నాటికి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పుష్కరాల పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

రాజమండ్రి : రాజమహేంద్రవరం పుష్కరాల ఘాట్ నుంచి గోదావరిలో పడవ మీదుగా పుష్కరాల పనులు, గోదావరి తీర ప్రాంతం కాలుష్యం తదితర అంశాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. "కాలుష్యరహిత గోదావరి" అనే లక్ష్యంతో గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకమైన రీతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోందని, దీనికి అనుగుణంగా ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. లి నల్లా ఛానెల్ కాలుష్యం, ఛానల్ నుంచి గోదావరిలోకి నేరుగా కలుస్తున్న కాలుష్యకారక వ్యర్థాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న ఉపముఖ్యమంత్రి, గోదావరి పేపర్ మిల్ వ్యర్థ జలాలు ఎక్కడ శుద్ధి చేస్తున్నారని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ శ్రీకృష్ణయ్య ని ప్రశ్నించి వివరాలు అడిగారు. నల్లా ఛానల్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ పరిస్థితిని స్వయంగా పరిశీలించిన పవన్ కళ్యాణ్, రోజువారి వ్యర్థాలను ఎలా వేరు చేస్తున్నారని వచ్చే మురికి నీటిని ఎలా శుద్ధి చేస్తు న్నారని, శాస్త్రీయ పద్ధతిని అనుసరిస్తున్నారా అని ఆరా తీసారు. నల్లా ఛానల్ ద్వారా రోజువారి ఎన్ని మిలియన్ లీటర్ల మురుగునీరు గోదావరిలోకి నేరుగా వస్తోంది, దీనిలో ఎంత భాగం నీరు శుద్ధి అవుతోంది అన్న విషయంపై ఆరా తీసారు. లి రోజువారి సుమారు 55 ఎం.ఎల్.డి. ల మేర మురుగు నీరు రాజమహేంద్రవరంలో గృహాల నుంచి విడుదల అవుతోందనీ, దీనిలో కేవలం 15 శాతం మేర మాత్రమే సీవరేజ్ ప్లాంట్ల ద్వారా నీరు శుద్ధి అవుతోంది అని అధికారులు వివరించారు. కేంద్రం ద్వారా వచ్చే నిధులను పారదర్శకంగా వినియోగించుకోవాలని, మురుగు నీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన తర్వాత గోదావరిలోకి వదిలేలా చూడాలని అయన సూచించారు. లి గోదావరి పుష్కరాల పనులు జరుగుతున్న తీరును ఉప ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి వివరించారు ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్సి సోము వీర్రాజు, , రాజమండ్రి నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జూన్ నుంచి అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్టు

శ్రీకాకుళం, మే 25, ( వాయిస్‌టుడే) : ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి విమానాశ్రయాన్ని సిద్ధం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జూన్‌లో ఎయిర్‌పోర్టు పనులు ముగియనుండటంతో, జులై నుంచి ఇక్కడి నుంచి అధికారికంగా విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయిఎయిర్‌పోర్టు ప్రారంభానికి ముందే అంతర్జాతీయ విమానయాన సంస్థలు భోగాపురం నుంచి సర్వీసులు నడిపేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇందులో భాగంగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ అనుబంధ చౌక ధరల విమానయాన సంస్థ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది జులై 8వ తేదీ నుంచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తమ విమాన సర్వీసులను నడుపుతామని సదరు సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీనితో ఎయిర్‌పోర్టు ప్రారంభమైన తొలి రోజుల్లోనే ఉత్తరాంధ్రకు సింగపూర్‌తో అంతర్జాతీయ కనెక్టివిటీ లభించనుంది.భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రావడం వల్ల విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభతరం కానున్నాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా రంగాలు మరింత వృద్ధి చెందడానికి, పర్యాటక రంగం విస్తరించడానికి ఈ ఎయిర్‌పోర్టు కీలక మైలురాయిగా మారనుంది. గడువులోగా పనులన్నీ పూర్తి చేసి జులైలో విమానాలను పరుగులు పెట్టించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను ముమ్మరం చేసింది. ఉత్తరాంధ్రలోని ఫార్మా, ఆక్వా, ఐటీ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికి వీలుగా ఇక్కడ ఒక భారీ అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.కాగా ఈ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్ట్ మొదటి దశ పూర్తి కాగానే, ఇక్కడి నుంచి ఏడాదికి సుమారు 60 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించేలా వసతులు కల్పిస్తున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న రన్‌వే పొడవు సుమారు 3.8 కిలోమీటర్లు. దీనివల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయాణీకుల విమానమైన ఎయిర్‌బస్ ఏ380 లాంటి జంబో జెట్ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవ్వగలవు.

RNI No: TGTEL/25/A2649
VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..



# ప్రణాళిక బద్ధంగా నాలాల అభివృద్ధితో ముంపు రహిత ప్రాంతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్ మే 25(వాయిస్ టుడే) :130 – సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని గంపల బస్తీలో పర్యటించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ నిర్మాణంలో ఉన్న నాలా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాలాల నిర్మాణం ద్వారా వర్షాకాలంలో ముంపు తీవ్రతను తగ్గించడంతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికే నాలాల అభివృద్ధి దాదాపు నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో పూర్తయిందని, గత పన్నెండేళ్ల కాలంలో ప్రణాళిక బద్ధంగా నాలాలను అభివృద్ధి పరిచామని అన్నారు. పూర్తిస్థాయి నాలాల అభివృద్ధి ద్వారా “జీరో – ముంపు రహిత ప్రాంతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. నాలా నిర్మాణ పనులలో పర్యవేక్షణ, పనుల్లో అలసత్వం తీరుపై అధికారులపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విస్తరణ పనులతో పాటు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లావణ్య, ఇంజనీరింగ్ ఎస్.ఈ సక్కు భాయ్, వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీ నారాయణ, అడప శేషు, దుర్గా రావు, రంగా, వెంకట్ రెడ్డి, రఘు శంకర్, ప్రసాద్, మణికంఠ, నదీమ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డా. పెరుక రాజుకు విశ్వ విఖ్యాత సాహిత్య శిరోమణి పురస్కారం



ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త భారత మాత గర్జించే తెలంగాణ ముద్దు బిడ్డ డా. పెరుక రాజు అసాధారణ సాహిత్య ప్రతిభకు గుర్తింపుగా, విశ్వ విఖ్యాత శిరోమణి పురస్కారం 2026 తనను వరించింది. సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన రచనల ద్వారా ఆయన చూపుతున్న విశిష్ట ప్రతిభకు లభించింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి ఆర్ జన్మదిన ప్రత్యేక కార్యక్రమంలో డా పెరుక రాజు ఈ పురస్కారం హైదరాబాద్ ప్రధానం చేయనున్నారు. కూలి రైతు కుటుంబానికి చెందిన పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో సేవలందిస్తున్నారు. జాతీయ కవిగా గేయకవిగా రచయితగా అనువాదకుడిగా అనేక భారతీయ భాషల మధ్య భావాలు, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందారు.

## జూన్ 8 న మునిసిపల్ కార్యాలయం ముట్టడి




నాగారం, మే 25:-(వాయిస్ టుడే): కీసర మునిసిపల్ కార్మికులకు ఈఎస్ ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ కమీషనర్ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా కన్వీనర్ నర్సింగరావు మాట్లాడుతూ రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. లేని పక్షంలో జూన్ 8 న మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామనీ హెచ్చరించారు.

## మజ్జిగ తాగండి... ఆరోగ్యంగా ఉండండి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్




కుత్బుల్లాపూర్ మే 25(వాయిస్ టుడే): 130 – సుభాష్ నగర్ జీడిమెట్ల బస్ డిపో వద్ద బిఆర్ఎస్ నాయకులు కోలా శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాదాచారులకు మజ్జిగ పంపిణీ చేయడం అనేది మాధవ సేవతో సమానమని అన్నారు. మజ్జిగ తాగి అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, గుబ్బల లక్ష్మీ నారాయణ, కట్ట సుందర్ బాబు, కట్ట సుకుమార్, ప్రేమ్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డి

### సన్మానించిన భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామానికి చెందిన ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డి ప్రపంచంలోనే ఎత్తయిన మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి స్వగ్రామమైన భౌరంపేట్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు మరియు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్పునూరి తులసిరెడ్డి శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. గ్రామానికి, ప్రాంతానికి తులసిరెడ్డి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిద్దెల యాదిరెడ్డి పల్పునూరి పద్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (చింటు) పల్పునూరి విష్ణువర్ధన్ రెడ్డి పల్పునూరి బల్వంత్ రెడ్డి గుర్రాల శ్రీకాంత్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని వారి నివాసంలో నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ప్రజలు పలు సమస్యలపై కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం మరియు అంతర్గత రోడ్లు, డ్రైనేజీ మరియు మంచి నీటి సరఫరా, కాలనీలలో వీధి దీపాలు ( స్ట్రీట్ లైట్స్ ) వంటి ఇతర సమస్యలపై వారిని కలిసి వినతి పత్రాలను అందించారు..

వారు తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కొన్నిటిని తక్షణమే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు..



## నాగారం ఓల్డ్ విలేజ్ కాలనీలో తక్కువ నీటి ఒత్తిడి సమస్యలపై ప్రత్యేక తనిఖీలు

నాగారం, మే 25:-(వాయిస్ టుడే): “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగారం ఓల్డ్ విలేజ్ కాలనీలో తక్కువ నీటి ఒత్తిడి సమస్యలపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో నాగారం వార్డు మేనేజర్ (ఇంజనీరింగ్) సాయికిరణ్ గౌడ్ సరఫరా సమయాల్లో లైన్‌మెన్‌లతో కలిసి సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కొంతమంది వినియోగదారులు మోటార్ల ద్వారా నేరుగా నీటిని ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇతర వినియోగదారులకు తక్కువ ఒత్తిడితో నీటి సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.

దీనిపై వెంటనే స్పందించిన అధికారులు సంబంధిత మోటార్లను తొలగించి, సాధారణ నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మేనేజర్ (ఇంజనీరింగ్) సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ ఈ చర్య ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదు. ప్రతి ఇంటికి సమాన నీటి సరఫరా అందేలా చేసి, తక్కువ ప్రెషర్ సమస్యలను నివారించడమే ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. అలాగే ఇతర వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా సహకరించాలని ప్రజలకు సూచించారు. నీటి సరఫరాకు సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా అంతరాయాలు గమనించిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి సిబ్బంది, అయా కాలనీల బాధ్యులు పాల్గొన్నారు.



## హరితపురి, విజయపురి కాలనీలను కలిపే బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలి

నాగారం, మే 25:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ పరిధి హరితపురి కాలనీ మరియు విజయపురి కాలనీలను కలిపే బ్రిడ్జిని తక్షణమే నిర్మించాలని ఆయా కాలనీల ప్రతినిధులు కోరుతున్నారు. గత సంవత్సరం 2025 ఆగస్టు నెలలో వరదలకు ఈ బ్రిడ్జి కూలడం జరిగిందని. దానితో గత తొమ్మిది పది నెలలుగా హరితపురి కాలనీ మరియు విజయపురి కాలనీవాసులు కనెక్టివిటీ దారి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, యువ నాయకులు కాకుంట్ల జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి, ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డిని సోమవారం ఆమె కార్యాలయంలో కలిసి వంతెన పనులు ఎమర్జెన్సీ పనిగా పరిగణలోకి తీసుకొని త్వరగా పనులు పూర్తి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలానే రాంపల్లి డబుల్ బెడ్ రూమ్స్ లో ఉన్న సమస్యలపై కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపల్లి డబల్ బెడ్ రూమ్ నివాసితులు పాల్గొనడం జరిగింది.




## ముదిరాజుల సింహావలోకనం సదస్సును విజయవంతం చేయండి

### కుషాయిగూడ ముదిరాజ్ సంఘం పిలుపు

నాగారం, మే 25:-(వాయిస్ టుడే): ఈనెల 26వ తేదీన నెక్లెస్ రోడ్, జలవిహార్‌లోని గ్రాండ్ లైన్స్‌లో ముదిరాజ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జరగనున్న ‘ముదిరాజుల సింహావలోకనం’ సదస్సును విజయవంతం చేయాలని కుషాయిగూడ ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను చక్రిపురం క్రాస్ రోడ్, కుషాయిగూడలో సంఘం నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పిట్టల నాగరాజు ముదిరాజ్, కార్యదర్శి గడ్డల పాండు ముదిరాజ్ మాట్లాడుతూ, ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఎంపీ ఈటల రాజేందర్ ముదిరాజ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ముదిరాజుల సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు మరియు భవిష్యత్తు కార్యాచరణపై ఈ సదస్సులో కీలక చర్చ జరగనుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో ముదిరాజులు అత్యధిక జనాభా కలిగి ఉన్నారని, వెనుకబడిన కులంగా ఉన్నారని స్పష్టమైందని నాయకులు గుర్తు చేశారు. ‘మా జనాభాకు తగ్గట్లుగా మా వాటా’ అనే నినాదంతో రాజకీయ, విద్యాపరమైన అవకాశాల కోసం తాము పోరాడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏ జాబితాలోకి మార్చాలనే తమ చిరకాల వాంఛను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ముదిరాజ్ సంఘం నాయకులు శగాంటి రవి, బొల్లా శ్రీనివాస్, కొలిపాక కనకయ్య, రెడ్డబోయిన రాజు, పిట్టల భరత్ పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఢిల్లీలో జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్‌ను కలిసిన ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

నాచారం (వాయిస్ టుడే):దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆ కమిషన్ చైర్పర్సన్ జస్టిస్ కేజీ బాలకృష్ణన్ ను సభ్యులు ప్రొఫెసర్ సుష్మ యాదవ్ రవీందర్ జైన్లను కలిసి గంట సేపు వివిధ అంశాలపై ముఖ్యంగా వేల సంవత్సరాలుగా దళితులు మరియు దళిత క్రైస్తవులు అంటరాని వారిగా అనేక అవమానాలు పడుతున్నారని వారు మతం మారిన వారి కులం మారని కారణంగా అన్ని రంగాల్లో వివక్షత ఎదుర్కొంటున్నారని అందుకే దళిత బుద్ధిష్టులు సీక్కులకు షెడ్యూలు కులాల హోదా కల్పించినట్లే దళిత క్రైస్తవులకు ఆ హోదా కల్పించాలని ధ్రా×(భీమ్ రావ్ అంబేద్కర్)పార్టీ తెలంగాణ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు సోమవారం ఢిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లోని కమిషన్ ఆఫీస్ లో ప్రొఫెసర్ నటానియల్ తో కలిసి 300 వందల పేజీల ఎవిడెన్స్ రిపోర్ట్ అందించారు అగ్రవర్ణాలు క్రైస్తవులుగా మారితే జుఔా రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని అలాగే బీసీలు క్రైస్తవులుగా మారిన వారి రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని చివరికి ఆదివాసి గిరిజనులు క్రైస్తవులుగా మారిన వారికి రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని



కేవలము షెడ్యూల్డ్ కులాలకు మాత్రమే క్రైస్తవ మతం మారితే రిజర్వేషన్లు రద్దు అవుతున్నాయని రాజ్యాంగంలో ఎక్కడ మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించలేదని అంతేకాకుండా షెడ్యూలు కులాల రిజర్వేషన్ల విషయంలో ఏ ఆర్టికల్లోనూ హిందూ దళితులకు మాత్రమే రిజర్వేషన్లు వర్తిస్తాయని లేదని కేవలము 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు పారానాంబర్ త్రీ ని ఆధారంగా చేసుకుని వారికి రిజర్వేషన్లు రద్దు చేయడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని అందుకే 1950 ఆర్డర్ ను సవరించడం లేదా రద్దుచేసి దళిత క్రైస్తవ కూడా ఎస్సీ హోదా కల్పించాలని ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ కోరారు అన్ని మతాల్లో అంటరాని వారికి వివక్షత కొనసాగి కొనసాగినట్లే క్రైస్తవ మతంలో కూడా కులాపరమైన వివక్షతను కొనసాగిస్తున్న కారణంగానే కాథలిక్ క్రైస్తవ అధినేత పోపు జాన్ పాల్ భారత దేశంలో కులవీచిత ఉందని అందులో కతలి క్రైస్తవులు పాటిస్తున్నారని అంగీకరించారు క్రైస్తవ అధినేత అంగీకరించినప్పుడు భారత న్యాయవ్యవస్థ అలాగే పాలన వ్యవస్థ ఎందుకు అంగీకరించదని కేవలం 1950 ఆర్డర్ టెక్నికల్ అంశమేనని రాజ్యాంగంలో ఎక్కడ హిందూ షెడ్యూల్ కులాలకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించాలని లేదని అలాగే పార్లమెంటులో ఈ అంశంపై చర్చ జరగనేలేదని అలాంటప్పుడు క్రైస్తవ మతం మారిన షెడ్యూల్ కులాలకు రిజర్వేషన్లు ఇవ్వకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘన అని అవసరమైతే ఈ అంశంపై అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆశ్రయిస్తామని ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ కమిషన్ కు వివరించారు.

వాయిస్
హైదరాబాద్
మంగళవారం 26 మే 2026



## ఐఎన్‌టీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా అత్వెల్లి రవికాంత్ నియామకం

కుత్బుల్లాపూర్ మే 25(వాయిస్ టుడే): భారత జాతీయ కార్మిక కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమానికి మరింత బలం చేకూరే విధంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా అత్వెల్లి రవికాంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి చేతుల మీదుగా రవికాంత్ నియామక పత్రాన్ని ఘనంగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ జలమండలి అధ్యక్షుడు మోగుల రాజు రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రవికాంత్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అలాగే ఐఎన్‌టీయూసీ కార్యదర్శి చంద్రశేఖర్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగుల హక్కుల సాధనలో ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అత్వెల్లి రవికాంత్ నాయకత్వంలో మేడ్చల్ జిల్లాలో కార్మిక ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చంద్రశేఖ కార్మికుల ఐక్యతే మా బలం -- కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం అనే నినాదంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బి కిషోర్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెళ్లిరోజును పురస్కరించుకుని అన్నవరం శ్రీ వీర సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న బీర్ల అయిలయ్య- అనిత దంపతులు

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట బీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శ్రీమతి బీర్ల అనిత తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నవరం దేవస్థానంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.

అలాగే తమ 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ బీర్ల అయిలయ్య అనిత దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతామని తెలిపారు.



## నాచారం హెచ్ ఎం టి నగర్ చెరువులో 37.5 కోట్ల రూపాయల వ్యయంతో హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ

### ఉప్పల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం (వాయిస్ టుడే):37.5 కోట్ల రూపాయల వ్యయంతో నాచారం హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులలో భాగంగా సోమవారం చెరువు యొక్క అలుగు ను తొలగించారు. అలుగు కూల్చివేత పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు మరియు కాలనీ ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు. దీంతో చెరువులోని నీరు బయటికి వెళ్లి చెరువు తొందర్లోనే ఖాళీ అవుతుంది అని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తెలియజేశారు.

చెరువు ఖాళీ అవడం సుందరీకరణ పనులు ప్రారంభం అవడం పట్ల నాచారం డివిజన్ లోని అన్ని కాలనీల ప్రతినిధులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తొందర్లోనే పటేల్ కుంట చెరువు కూడా సుందరీ కరణ పనులు ప్రారంభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మరియు హెచ్ఎంటి నగర్ బాపూజీ నగర్ సరస్వతీ నగర్ ఇందిరానగర్ శ్రీ రాఘవేంద్ర నగర్ రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ తదితర కాలనీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

### ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయానికి వినతిపత్రం

హైదరాబాద్ : మే 25;( వాయిస్ టూ డే): ముషీరాబాద్ మండలం పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన విద్యా నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయని స్థానిక తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు యాడ్ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ముషీరాబాద్ జోన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ లక్ష్మణ్ సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు.



పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫార్ములు మరియు ఇతర విద్యా సామగ్రిని తమ వద్దనే కొనుగోలు చేయాలని బలవంతం చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తల్లిదండ్రులు తమకు నచ్చిన దుకాణాల్లో పుస్తకాలు, యూనిఫార్ములు కొనుగోలు చేసుకునే హక్కు ఉన్నప్పటికీ, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఆ హక్కును కాలరాస్తూ అధిక ధరలకు సామగ్రిని విక్రయిస్తున్నాయని విమర్శించారు. దీంతో సాధారణ, మధ్యతరగతి మరియు పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.

అలాగే ౼ాజ, ౼ా, దీజ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫార్ములు, రవాణా తదితర సంక్షేమ సదుపాయాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి ప్రైవేట్ పాఠశాలలు దోపిడీకి పాల్పడుతున్నాయని మండిపడ్డ నాయకులు, ఈ వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక విచారణ చేపట్టి నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే పేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన అన్ని విద్యా హక్కులు సమర్థవంతంగా అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి ౼ా. =వఋుత్ప్ర =వ౧౧౧ వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు మరియు ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాడ్ ధర్మ సమాజ్ పార్టీ ముషీరాబాద్ అధ్యక్షుడు గూడపర్తి సంతోష్ కుమార్, నాయకులు శివ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తార్నాకలో రియాన్స్ హోటల్ మెనేజ్మెంట్ కాలేజీ ప్రారంభోత్సవం

### సందడి చేసిన హీరోయిన్ ప్రణీత

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): తార్నాకలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన రియాన్స్ హోటల్ మెనేజ్మెంట్ కాలేజీ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా సినిమా హీరోయిన్ ప్రణీత, అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నిర్వాహకులు ఫౌండర్ డైరెక్టర్ శ్రీవాణి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కాలేజీని ప్రారంభించిన ప్రణీత విద్యార్థులతో కలిసి కొంత సేపు సరదాగా సందడి చేశారు. విద్యార్థులు ఆమెతో సెల్ఫీలు దిగడానికి పోటీ పడ్డారు.



## దేవాలయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: బండి రమేష్

### - మూసాపేట్ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్

కూకట్‌పల్లి: మే 25(వాయిస్ టుడే): తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ మూసాపేట్ లక్ష్మికళ సినిమా హాల్ సమీపంలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాచమల్ల బిక్షపతి గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్‌గా, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఆలయాలు సంస్కృతి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకలని పేర్కొంటూ, నూతన కమిటీ సభ్యులు భక్తి భావంతో సేవా కార్యక్రమాలు విస్తరించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు ఆలయ అభివృద్ధికి చేసిన కృషిని అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి ప్రజల ఆక్రందనపై స్పందించిన గవర్నర్

- మాధవరం కాంతారావు వినతికి సానుకూల స్పందన
- కేపీహెచ్ బి నుండి జెఎన్ టియు సర్వీస్ రోడ్డులో ఆక్రమణలు, భద్రతా సమస్యలపై లోక్ భవన్‌లో గవర్నర్‌కు వినతి



కూకట్‌పల్లి: మే 25(వాయిస్ టుడే): స్వచ్ఛభారత్ అభియాన్ ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు నేడు లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ను కలిసి కేపీహెచ్ బి రోడ్ నెం.1 నుంచి జెఎన్ టియు వరకు ఉన్న సర్వీస్ రోడ్డులో తీవ్ర ఆక్రమణలు, భద్రతా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సుమారు 350కు పైగా అక్రమ దుకాణాల కారణంగా రహదారులు ఇరుకుగా మారి అత్యవసర వాహనాల రాకపోకలు సైతం ఇబ్బందిగా మారాయని, అక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి గుర్తింపుపై స్థానికుల్లో భద్రతా ఆందోళనలు ఉన్నాయని మాధవరం కాంతారావు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే జిహెచ్ఎంసి , ట్రాఫిక్ పోలీసులు, డీజీపీకి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో గవర్నర్‌ను ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. దీనిపై గవర్నర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజల ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేసినట్లు కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భరత్‌నగర్ శ్రీ సాయి అయ్యప్ప ఆలయంలో ఘనంగా 36వ వార్షికోత్సవం

### - ప్రత్యేక పూజలు, అభిషేకాలు, డాక్టర్ పి. నాగిరెడ్డికి ఆలయ కమిటీ సన్మానం

కూకట్‌పల్లి:మే 25(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని భరత్‌నగర్ కాలనీలో ఉన్న శ్రీ సాయి అయ్యప్ప ఆలయంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి 36వ వార్షిక ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి పాల్గొనగా, ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు వాసిరెడ్డి కృపాకర్, పండుగ సత్తయ్య, రామకృష్ణ ప్రసాద్, రాధాకృష్ణన్, రాము, అంజిరెడ్డి పాల్గొన్నారు.



# కూకట్‌పల్లి బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్‌పై కేటీఆర్, మాధవరం ఫైర్

### "అభివృద్ధి మా హయాంలోనే.. కాంగ్రెస్ హామీలు మోసం" కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన బిఆర్ఎస్ నేతలు

కూకట్‌పల్లి: మే 25(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సోమవారం ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. బాలనగర్, జేఎన్టీయూ, కైతలాపూర్




ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, వాటర్ ట్యాంకులు, ఎస్టీపీ ప్లాంట్లు, నూతన డ్రైనేజీ వ్యవస్థ, పార్కులు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక్క అభివృద్ధి పని ముందుకు సాగలేదని ఆరోపించారు.

అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, ఓట్ల తొలగింపు ప్రక్రియలో అవకతవకలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. "ఓటు మీ హక్కు" అంటూ ఎస్ఐఆర్ నమోదు సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చారు.

హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మించలేదని ఆరోపించిన కేటీఆర్, నిర్మించినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక





# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేషన్ చైర్మన్లు

## భేటీలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



హైదరాబాద్, మే 25 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇటీవల నియమితులైన వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమం, ప్రభుత్వ లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కూడా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేలా కార్పొరేషన్ ద్వారా మున్నూరు కాపు వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాల్గొని తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తామని తెలిపారు.




అంబర్ పేట్ వర్కింగ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్‌లో నూతనంగా ఎన్నికైన కోశాధికారి హర్షా రాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన అంబర్ పేట్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

## జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విష్ణువర్ధన్ రెడ్డి



హనుమకొండ,వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు డి. విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికయ్యారు. రాష్ట్ర నెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన హనుమకొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఎన్నికలకు ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కైలాష్ యాదవ్ అబ్జర్వర్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి డి. విష్ణు వర్ధన్ రెడ్డి,కార్యదర్శిగా సీహెచ్.సూర్య రావు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ మాజీ డైరెక్టర్ రాజనాల శ్రీహరి,తెలంగాణ రాష్ట్ర నెట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లిల్లీ ఫ్లోరెన్స్,డివైఎస్ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యుడు సంఘాని రజనీకాంత్ జన్మదిన వేడుకలు



కోదాడ, మే 25 (వాయిస్ టుడే ప్రతినిధి): గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యుడు, అమెరికా వాసి సంఘాని రజనీకాంత్ జన్మదిన వేడుకలను కోదాడలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కందికొండ శ్రీనివాస్ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు కేక్ కట్ చేసి రజనీకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభ్యున్నతి, సేవా కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ పలువురు వక్తలు అభినందనలు తెలిపారు. విదేశాల్లో ఉంటూ కూడా మున్నూరుకాపు సమాజ అభివృద్ధికి, యువతకు ప్రోత్సాహం అందించడంలో రజనీకాంత్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపాటి వెంకటేశ్వరరావు, పొన్నం ఏసు (రిటైర్డ్ సీఈఓ), కంబాల నరేష్, కాంగ్రెస్ నాయకుడు భద్రం రాజు, రవీందర్ అడ్వకేట్, వేముల శ్రీనివాస్, ఎనే భార్గవ్, మున్నూరుకాపు మహిళా నాయకురాలు నీలం అన్నపూర్ణతో పాటు కుల పెద్దలు, సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. రజనీకాంత్ ఆయురారోగ్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తూ సభలో పాల్గొన్నవారు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వడదెబ్బకు యువకుడి మృతి



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 25 : ఖిలా వరంగల్ మండలం 43 వ డివిజన్ మామునూరు జాన్సీ నగర్ కు చెందిన కొంగ ప్రదీప్ అనే యువకుడు (35) సంవత్సరాలు వడదెబ్బ కారణంగా ఆదివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వృత్తిరీత్యా మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్న ప్రదీప్ ఇటీవల 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఉద్యోగరీత్యా బయట తిరిగి ఎండల వడగాలుల తీవ్రత కు అసత్వత కు గురైనాడు. వడదెబ్బకు గురైన ప్రదీప్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న సందర్భంగా మరణించాడు. మృతుడు అవివాహితుడు కాగా ఎదిగిన కొడుకు వడదెబ్బ కారణంగా మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ప్రవీణ్ పలు సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు.ప్రదీప్ మృతి పట్ల స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు వడదెబ్బ కారణంగా మరణించిన ప్రదీప్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

# న్యాయవాదుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలి



## నిందితులకు బెయిల్ పిటిషన్ వేయకూడదని తీర్మానం తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరత్నం

తొర్రూరు, మే 25 వాయిస్ టుడే : సహచర న్యాయవాది ఖాజా మెయినుద్దీన్ హైదరాబాదులో అతి దారుణంగా హత్య గావించబడిన సంఘటన లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తొర్రూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కోర్టు హాల్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ దారుణ హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిందితులకు ఎవరు బెయిల్ వేయ కూడదని తొర్రూర్ బార్ అసోసి యేషన్ హాల్ నందు కార్యవర్గ న్యాయ వాదులు అందరి చేత వారు తీర్మానం చేయించి మృతుడి ఆత్మకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తొణుకునూరి సైదులు, ఉపాధ్యక్షులు దరావత్ నాగేష్, కోశాధికారి టీ కృపావతి, స్పోర్ట్స్ సెక్రటరీ ఎల్లేష్, సభ్యులు బొర్రా కుమార్, జి. విజయ, అనిల్, సీనియర్ న్యాయవాది వల్లపు మహేష్, ఘనపురం రామకృష్ణ, యాకేందర్, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ అధ్యక్షునిగా ఏనుగు మల్లారెడ్డి



సికింద్రాబాద్/ఉప్పల్, మే 25 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉప్పల్ డివిజన్ హనుమాన్ నగర్ కాలనీలో ఆదివారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఏనుగు మల్లారెడ్డి సమీప ప్రత్యర్థి పై భారీ ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గెలుపొందిన అనంతరం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని కాలనీవాసులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అధ్యక్షునిగా గెల్పొందిన ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ హనుమాన్ నగర్ కాలనీలో గత 20 సంవత్సరాలుగా కాలనీ కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కాలనీ అభివృద్ధి కొరకు పాటుపడతామని తెలిపారు. గెలిపించిన కాలనీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బీసీ సంక్షేమ శాఖలో సెక్రటరీ, కమీషనర్లుగా బీసీలనే నియమించాలి

### బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సి.రాజేందర్



హైదరాబాద్, మే 25: బీసీ సంక్షేమ శాఖలో సెక్రటరీ, కమీషనర్లుగా బీసీలనే నియమించాలని బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సి.రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖలో రెండు సంవత్సరాలుగా పూర్తి స్థాయి అధికారులను నియమించడం లేదని, ఇంచార్జీలతో కాలయాపన చేస్తుండటంతో బీసీల సమస్యలు పెండింగ్ లోనే ఉంటున్నాయని పేర్కొన్నారు. నాన్ బీసీగా ఉన్న బీసీ వెల్ఫేర్ కమీషనర్ నాన్ బీసీ అధికారులను ప్రోత్సహిస్తూ.. బీసీ ఉద్యోగులను వేదిస్తున్నారని ఆరోపించారు. బీసీ రెసిడెన్షియల్ సొసైటీ సెక్రటరీగా, బీసీ కార్పొరేషన్ ఎండిగా, బీసీ సంక్షేమ శాఖలోని పెద్ద పోస్టులన్ని బీసీ వ్యతిరేకులైన నాన్ బీసీలను నియమిస్తూ బీసీ సంక్షేమ శాఖను భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. మైనార్టీ శాఖలో మొత్తం మైనార్టీలను, ఎస్సీ వెల్ఫేర్ ఎస్సీలను, ఎస్టీ వెల్ఫేర్ లో ఎస్టీలను నియమిస్తూ బీసీల వెల్ఫేర్ లో మాత్రం బీసీలను నియమించకుండా నాన్ బీసీలనే ఎందుకు నియమిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారులు బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంటే మంత్రులు మౌనంగా ఎందుకు ఉంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వంగా బీసీలను అణగదొక్కేందుకే నాన్ బీసీలకు ప్రాధాన్యతనిస్తూ బీసీలను పూర్తిగా విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. బీసీల పట్ల సీఎంకు చిత్తశుద్ధి ఉంటే బీసీ సంక్షేమ శాఖలో ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్, ఎండి తదితర పోస్టుల్లో బీసీ ఉన్నతాధికారులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు గడ్డిగొల్ల అనంతయ్య, నీల వెంకటేష్, గోరిగె మల్లేష్, జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీష్, మోడీ రాందేవ్, శివకుమార్ యాదవ్, భీంరాజ్, అంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## "రైజ్ అప్ "అంతెం ఆడియో సిడి ఆవిష్కరణ

హైదరాబాద్, మే 25: వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ లయన్ మట్ట నాగరాజు ఆధ్వర్యంలో రూపొందించిన కన్స్యూమర్ రైట్స్ "రైజ్ అప్ "అంతెం ఆడియో పాటను ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఎస్ రామానుజ స్వామి ఆవిష్కరించారు. "రైజ్ ఆఫ్ "అంతెం స్విచ్ ఆన్ చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం సంస్థ చేసే పనుల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ లయన్ మట్ట నాగరాజు మాట్లాడుతూ.. "రైజ్ అప్ " అంతెం వెస్ట్రన్ సంగీతం ఇంగ్లీష్ లో క్షుణ్ణంగా పరిశీలించి రూపొందించామని పేర్కొన్నారు. నేటి యువత కి అర్థమయ్యే విధంగా స్వరపరచడం జరిగిందని తెలిపారు . వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019 అంశాలను పరిగణలోకి తీసుకుని రూపొందించామని తెలిపారు. కార్యక్రమంలో మల్లేశ్వర ప్రసాద్ చైర్మన్ అడ్మిన్, తెలంగాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవ రెడ్డికీ కృతజ్ఞతలు తెలిపిన బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట ( వాయిస్ టుడే ) మే 25 : వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కమిటీలో బీసీ లను గుర్తించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరెక్టర్లు గా 7 గురికి అవకాశం కల్పించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఎమ్మెల్యే కు అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్లు గా అవకాశం పొందిన లక్కర్సు రమేష్ (నర్సంపేట), కీసరి వెంకటేశ్వర్లు(నర్సంపేట), కొలిపాక రాజయ్య(కమ్మపెల్లి), జినుకల సంపత్(రామారం), దామెర రవీందర్(ఆకుల తండ) మహిళా డైరెక్టర్లు కత్తి చైతన్య, (లక్నెపెల్లి), దోని కీర్తన, (నర్సంపేట) లకు డ్యాగల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
మంగళవారం 26 మే 2026

## ట్రస్మా వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా నియామకమైన పంచకం నర్సయ్య



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 25 : ట్రస్మా (వడుప్సా) వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన అరవింద పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పంచకం నర్సయ్య నియామకమయ్యారు. నగరంలోని హంటర్ రోడ్డులో గల జెఎస్ఎం పాఠశాలలో సోమవారం జరిగిన ట్రస్మా వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో పంచకం నర్సయ్య జిల్లా జాయింట్ సెక్రటరీగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పంచకం నర్సయ్య మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండి సంఘం అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే నాపై నమ్మకంతో నా నియామకానికి సహకరించిన ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగొమ్ముల రమేష్ రావు, జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జోన్ అధ్యక్షుడు సింగారపు రాజు, ప్రధాన కార్యదర్శి బాలవారి సుధీర్, కోశాధికారి అశోక్, రాష్ట్ర, జిల్లా, జోన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

తొర్రూరు, మే 25 వాయిస్ టుడే : ఆర్టీసీలో పనిచేసి పదవి విరమణ పొందిన ఉద్యోగస్తులకు ఆర్టీసీ సంస్థ ఇవ్వాల్సిన పాత బకాయిలను చెల్లించాలని తొర్రూరు డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు సోమవారం ఆర్టీసీ డిపో ముందు నిరసన చేసి, డిపో మేనేజర్ పద్మావతికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు డిపోలో వివిధ హోదాలలో పనిచేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి డిపో అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.రిటైర్డ్ అయిన తర్వాత 2017 నుండి రావాల్సిన ఆర్ పిఎస్ అరియర్స్ ఇప్పటి వరకు 9 సంవత్సరాల కాలం సెటిల్మెంట్లు సకాలంలో రాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. 2017 అరియర్స్ 2024 ఏప్రిల్ వరకు రావాల్సిన గ్రాడ్యుటి, లీవ్ ఎన్కాస్మెంట్ డిఫరెన్స్ డబ్బులు చెల్లించలేదని, వీటికి తోడు అరకొర పెనన్ పత్రాలలో కొన్ని సూక్ష్మ లోపాలు ఉన్నాయని, వాటిని ఈపీఎఫ్ఓ వారు తిరస్కరణకు గురిచేసి ఇబ్బందులు పెడుతున్నారని,డీడీలు చెల్లించిన కొందరికి హయ్యర్ పెన్షన్ 20 నెలలు గడిచినను ఇంకా మంజూరు చేయడం లేదని అన్నారు. 2013-17 వేతన వివరాలు ఈపీఎఫ్ఓకు పంపకుండా పెన్షన్ పెరిగే అవకాశం లేకుండా చేయడం వల్ల పూర్తిగా నష్టపోతున్నామని, ఆర్టీసీ లోన్ రిటైర్డ్ ఉద్యోగులు అప్పులు తీరక అధిక వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, 2025 నవంబర్ నుండి వారికి చెల్లించాల్సిన గ్రాట్యూటీ సెటిల్మెంట్ శాలరీ ఇంతవరకు చెల్లించలేదని, పిఎఫ్ కు సంబంధించిన డీడీలు చెల్లించి పిఎఫ్ పెన్షన్ రానివారు పెన్షన్ పత్రాలు తిరస్కరణ గురైన వారు ఇబ్బందులు పడుతున్నారని, తార్నాక మెడికల్ సౌకర్యాల విషయంలో కానీ, సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణానికి అనుమతి కూడా ఇవ్వడం లేదని వాపోయారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 70 మంది ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఎప్పుడు ఇస్తారు

తొర్రూరు, మే 25, వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా మే నెల నుండి ఇస్తానన్న వేతనాలు ఇంకా ఎప్పుడు ఇస్తారని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ అనుబంధం హెచ్106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి ప్రశ్నించారు. సోమవారం తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల ప్రకటించిన కనీస వేతనాల కేటగిరిలో గ్రామపంచాయతీ కార్మికులను ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు. చాలీచాలని జీతాలతో గ్రామపంచాయతీ కార్మికులు అనేక అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నుంచి మూడు నెలల వేతనాలు బకాయి ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వేతనాలను జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్స్ జీవన సవరించి కేటగిరీల వారిగా పంచాయతీ కార్మికులకు ప్రమోషన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించకపోతే దశలవారీగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియాబీకు,రాష్ట్ర నాయకులు గాదర బోయిన సంతోష్ జిల్లా నాయకులు పైడిపాల ప్రమోద్, పోలేపల్లి రాజు ,బంధు రాము, మాలోతు యాకన్న, బానోతు తాతారావు తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీ కార్యదర్శులకు బదిలీల కౌన్సెలింగ్

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి ):రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున సాధారణ బదిలీలో భాగంగా జిల్లాలోని 77 మంది పంచాయతీ కార్యదర్శులకు బదిలీల కౌన్సెలింగ్ సోమవారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమక్షంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ప్రక్రియను చేపట్టారు. మొత్తం 77 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి . వారికి నూతన గ్రామ పంచాయతీలను కేటాయించడం జరిగింది. కౌన్సెలింగ్ లో జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణులు పోషకాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాలు**




హనుమకొండ,వాయిస్ టుడే: గర్భిణీలు సరైన పోషకాహారం తీసుకునే విధంగా అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 25 నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని పోషణ మేళా,వంటల పోటీ,గర్భిణులకు రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు వైద్య ఆరోగ్యశాఖలు సమన్వయంతో జరుగుతున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. గర్భిణులు సరైన పోషక ఆహారాన్ని తీసుకునేవిధంగా అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలన్నారు. జంక్ ఫుడ్ ను తీసుకోవద్దని,ఆహార విధానంలో ఇంట్లో తయారు చేసుకున్న ఆహార పదార్థాలను తినే విధంగా అవగాహన కల్పించాలన్నారు. రోజువారి ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. రెండు సంవత్సరాల వరకు పిల్లలకు నూనె,సాల్ట్,షుగర్ ఇవ్వకూడదన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు పోషకాహారాన్ని అందిస్తున్నామని అన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి విశ్వజ మాట్లాడుతూ సమతుల ఆహారం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతిరోజు వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయ్యేవరకు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సరైన సమయంలో గర్భిణీలు టీకాలు వేసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని అందించిన వాళ్ళవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంగన్వాడి కేంద్రాల నుండి పోషకాహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించగా కలెక్టర్ వాటిని పరిశీలించి వంటల పోటీని నిర్వహించారు. గర్భిణీలకు రక్త పరీక్షలను నిర్వహించి ఆరోగ్య సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపివోలు స్వరూప, స్వాతి, ఏసిడిపిఓ సింధూరాణి, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ డిసి సుమలత,డీపీఎ,బీసీ లు,డిఎంసీ కళ్యాణి, డిహెచ్ఈడబ్యూ సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో లారీ బీభత్సం.. తృటిలో తప్పిన పెనుప్రమాదం

**అతివేగంగా వచ్చి డివైడర్‌ను ఢీకొట్టిన ఎరువుల లారీ**

**బ్రేకులు ఫెయిల్ కావడంతో ఘటన..జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్**

**రెండు గంటలపాటు శ్రమించి క్రేన్ సహాయంతో లారీ తొలగింపు**



కాజీపేట,వాయిస్ టుడే:లి కాజీపేటలో సోమవారం సాయంత్రం భారీ ప్రమాదం తృటిలో తప్పింది. వరంగల్ నుండి కడిపికొండ బ్రిడ్జి మీదుగా జనగామ వైపు ఎరువుల లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి రోడ్డుమధ్యలో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. అతివేగంతో వస్తున్న సమయంలో ఒక్కసారిగా బ్రేకులు పనిచేయకపోవడంతో డ్రైవర్ లారీని అదుపులోకి తీసుకురాలేకపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం తీవ్రతకు లారీ ముందు భాగం పూర్తిగా దెబ్బతినగా డివైడర్ కూడా పూర్తిగా ధ్వంసమైంది. ఘటన సమయంలో రోడ్డుపై వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. అయితే ఆ సమయంలో అటుగా ఇతర వాహనాలు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటన కారణంగా వరంగల్--హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రెండు వైపులా వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆ సమయంలో అప్పటికే వాహనాల తనిఖీలలో ఉన్న కాజీపేట సిఐ శ్యాం సుందర్,ట్రాఫిక్ సిఐ వెంకన్న,ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది వెంటనే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. స్థానికులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. దాదాపు రెండు గంటలకు పైగా శ్రమించి క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన లారీని రోడ్డుపక్కకు తరలించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమంగా పునరుద్ధరించారు. ఈ ఘటనలో ఎవరికి కూడా ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జాతీయ రహదారులపై అతివేగం,వాహనాల సాంకేతిక లోపాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## నగరంలో పోలీసుల నాకాబంది.. భారీ ఎత్తున వాహనాల తనిఖీ

**పత్రాలు లేని వాహనాలు స్వాధీనం.. బ్లాక్ ఫిలిం తొలగింపు**

**కాజీపేటలో తనిఖీలను స్వయంగా పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్**

**ఒక్కసారిగా రహదారులను దిగ్బంధించిన పోలీసులు.. భయాందోళన చెందిన ప్రజలు**

కాజీపేట,వాయిస్ టుడే: వరంగల్ నగరంలో పోలీసులు భారీ ఎత్తున ప్రత్యేక నాకాబంది నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసుధన్ ఆధ్వర్యంలో కాజీపేటలోని బాపూజీనగర్ సెంటర్ (కడిపికొండ బ్రిడ్జి) వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కాజీపేట సీఐ శ్యాంసుందర్ తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనాలపై విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాలపై నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బ్లాక్ ఫిలింలను తొలగించారు. అలాగే అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు,వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ మరియు అనుమానాస్పద కదలికలను అరికట్టే లక్ష్యంతో ఈ నాకాబంది నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని,ట్రాఫిక్ మరియు భద్రతా నియమాలను పాటించాలని అధికారులు సూచించారు.

లితనిఖీలను స్వయంగా పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్


తనిఖీల సమయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ స్వయంగా హాజరై స్థానిక పోలీసులు చేస్తున్న వాహనాలను తనిఖీ పర్యవేక్షించారు. హైదరాబాద్ వైపు వెళ్తున్న బస్సులను స్వయంగా ఆపిన కమిషనర్ సిబ్బందితో తనిఖీలు చేయించారు. ఒక్కసారిగా సుమారు 30 మంది పోలీసులు రహదారిపై మోహరించి వాహనాలను తనిఖీ చేయడంతో ప్రజలు ఏమి జరుగుతుందో అర్థంకాక కొంత భయాందోళనకు గురయ్యారు. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత కూడా పోలీసులు తనిఖీలు కొనసాగించారు. ఈ నాకాబందీలో కాజీపేట లా అండ్ ఆర్డర్ పోలీసులు,ట్రాఫిక్ పోలీసులు,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది,ఎస్బీ అధికారులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ కు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించండి

**దౌల్తాబాద్ గ్రామపంచాయతీ సభ్యుల డిమాండ్**




నర్సాపూర్ (వాయిస్ టుడే) : మండలం మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్లో రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి నియమించాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ సభ్యులు డిమాండ్ చేశారు మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శి పక్కనే ఉన్న హత్నూరకు గ్రామపంచాయతీకి ఇన్చార్జిగా నియమించారని వారు ఆరోపించారు ఇక్కడ మాత్రం వారానికి ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి చొప్పున ఇన్చార్జిలుగా వచ్చి పోతున్నారని దీనివల్ల స్థానిక ప్రజలకు సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపించారు తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి హత్నూర గ్రామపంచాయతీ ఇన్చార్జిగా వెళ్లడంపై అంతర్గతం ఏమిటి అని పలువురు ఆరోపిస్తున్నారు తమ పంచాయతీకి పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో గత నెల నుండి తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆరోపిస్తున్నారు పంచాయతీ కార్యదర్శి రూముకు తాళం వేసి ఉందని తమ పనులపై వచ్చే ప్రజలకు సరైన సమాధానం చెప్పలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు గ్రామపంచాయతీ పాలకవర్గం సమస్యలు కూడా విషయాన్ని కార్యదర్శికి దృష్టికి తీసుకు వెళ్దామంటే కార్యదర్శి లేకపోవడం తీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆరోపించారు ఇప్పటికైన దౌల్తాబాద్ పంచాయతీకి పర్మిట్ గా ఉన్న కార్యదర్శులు తిరిగి పంపించే విధంగా చూడాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ సభ్యులు కోరుతున్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 41 ఫిర్యాదులు స్వీకరణ**
**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి ): ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 41 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై యూత్ కాంగ్రెస్ ఆగ్రహం

**ఆటోకు తాడు కట్టి లాగిన డీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**మోడీ సర్కార్‌పై నిప్పులు**

**నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ శ్రేణులు**



కరీంనగర్,మే 25(వాయిస్ టుడే):ఎన్డిఏ ప్రభుత్వ పాలనలో రోజురోజుకీ పెరుగుతున్న పెట్రోల్,డీజిల్ ధరలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఇందిరా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా నేతలు ఆటో రిక్షాకు తాడు కట్టి లాగుతూ వినూత్న రీతిలో నిరసన తెలియజేయడంతో పాటు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్.డి.ఎ నేతృత్వంలోని నరేంద్ర మోడీ సర్కార్ నెల రోజుల్లోనే నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్యులకు మానసిక క్షోభకు గురి చేస్తున్నారు,బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని,దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇది నిజంగా సిగ్గుపడవలసిన విషయమని,నేరాలు ధరల్లో పెద్దగా హెచ్చు తగ్గులు లేకున్నప్పటికీ,గత యూపీఏ హయాంలో బ్యారెల్ ధర ఇంతకంటే ఎక్కువగా ఉన్నప్పటికీ సామాన్యులకు ఆర్థిక భారం పడకుండా సరసం అయిన ధరకే పెట్రోల్ డీజిల్ ఇంధనం అందించి పేద సామాన్యులకు అందించిన చరిత్ర ఉందని అన్నారు.కానీ నేడు అసమర్థ బీజేపీ ప్రభుత్వ పాలనలో రూపాయి విలువ పతనానికి చేరి దానివల్ల పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ఇప్పటికైనా పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో,రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఫహద్,అసెంబ్లీ అధ్యక్షులు పంజాల కృపా సాగర్, కార్పొరేషన్ అధ్యక్షులు ఉప్పరి విశాల్,గుర్రం వాసు గౌడ్,కార్పొరేటర్లు వరాల నరసింగం, పడాల శ్రీజ అజయ్,గుమ్మడి రాజకుమార్, పర్వతం మల్లేశం,నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,పులి ఆంజనేయులు గౌడ్, రజిత రెడ్డి,కుంభాల రాజ్ కుమార్,అబ్దుల్ రెహమాన్,ఆశిష్ గౌడ్,ఆమేర్,పెంట శేఖర్, ఎట్టం వేణు పాల్గొన్నారు.



## ట్రాన్స్పోర్ట్ అడిషనల్ కమిషనర్‌ను సన్మానించిన ట్రస్మా బాధ్యులు

కరీంనగర్,మే 25(వాయిస్ టుడే): అడిషనల్ కమిషనర్ ఆఫ్ ట్రాన్స్ పోర్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన చిదుర రమేశ్ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు వి డానియల్ రాజు,ఉప్పల్ మండలం అధ్యక్షులు విజేందర్ రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంలో పాఠశాల బస్సుల ఫిట్నెస్ మరియు రూట్ పర్మిట్ ఇతర అంశాలపై చర్చించి, అలాగే బస్సుల డ్రైవర్ శిక్షణ నిబంధనలను అమలు చేయాలని కోరారు.తప్పనిసరిగా ఫిట్నెస్ సర్టిఫికేట్ తో ఉండాలని అనె నిబంధనను తొలగించమని మేము విజ్ఞప్తి చేశాము దానికి అనుగుణంగా ప్రభుత్వం ద్వారా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిపారు అన్నారు.ం



## మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేత ముదుపు మల్లారెడ్డి

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) మే 25: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి కోరెం గ్రామానికి చెందిన ప్రముఖ బీఆర్ ఎస్ నాయకుడు ముదుపు మల్లారెడ్డి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి శాసన సభ్యులు మరియు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మల్లారెడ్డికి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మనబోయిన సువీన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రమణ రెడ్డి, అలాగే ముఖ్య నాయకులు అజయ్, మరియు పులి హన్మాండ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరుగుతున్న ప్రగతి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ముస్కు మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నాయకత్వంలో, మండల అధ్యక్షుల సహకారంతో కోరెం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని వీఓఏల దీక్షలు

బోయినపల్లి మే 25 (వాయిస్ టుడే ప్రతినిధి): తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని,గౌరవ వేతనం వద్దు కనీస వేతనం కావాలని ఉద్యోగ భద్రత కల్పించాలని బోయినపల్లిమండల కేంద్రంలో ఐకేపీ, వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సెర్ప్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తుండగా 5వ రోజుకు చేరుకుంది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ల డానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వీఓఏల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కనీస వేతనం రూ. 20,000 ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడంతో పాటు 58 జీఓను సవరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఐకెపి వివో ఏలు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి

**టీ ఆర్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్**



కరీంనగర్,మే 25(వాయిస్ టుడే): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీ ఆర్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ అన్నారు.కరీంనగర్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం,గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో ప్రజలు ఒక నిజాయితీగల ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని ఆశిస్తున్నారని,ఆ ఆశలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీనే సమాధానమని అభిప్రాయపడ్డారు.పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఈ సందర్భంగా మాధం రజిని కుమార్ యాదవ్ పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, ప్రతి వార్డు,ప్రతి బస్తీ వరకు తీసుకెళ్లాలని,ముఖ్యంగా యువత,బీసీలు,ఎస్సీలు,ఎస్టీలు, మైనార్టీలు మరియు అణగారిన వర్గాలను పెద్ద ఎత్తున పార్టీతో అనుసంధానం చేయాలని సూచించారు.పార్టీని ప్రజల ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త అంకితభావంతో పని చేయాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్**

బోయినపల్లి,వాయిస్ టుడే ప్రతినిధి మే 25 : కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ తెలిపారు బోయినపల్లి, తడగొండ దేశాయిపల్లి బూరుపల్లిలోని మహిళా సంఘ భవనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించగా అధికారులు , ప్రజాప్రతినిధులు ,నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామక్య సంఘాల బలోపే దానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహిళా సంఘ సభ్యుల సమావేశం కోసం ప్రభుత్వం పది లక్షల రూపాయలతో మహిళా సంఘ భవనాలు నిర్మించిందని అన్నారు.మహిళా సభ్యులకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు అందించి వ్యాపారాలు చేసుకొని కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు తోడ్పాటు అందిస్తుందన్నారు . కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి సేస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో జయశీల, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,ఏపిఎం పవన్ కుమార్ ఎంపీవో శ్రీధర్, సర్పంచులు నల్ల మోహన్ ,ఉయ్యాల శ్రీనివాస్ ,పెంచాల సౌమ్య నిమ్మ భాగ్యలక్ష్మి , మండల సమాఖ్య అధ్యక్షురాలు జలజ, బోయినపల్లి ఉప సర్పంచ్ మెరుపుల చందన,నాయకులు కొలువుల ప్రవీణ్,వార్డు సభ్యులు తదితరుల పాల్గొన్నారు



## మానవసేవే మాధవ సేవ అంటూ.. ముందుకెళ్తున్న జనహిత ఫౌండేషన్

పాల్వంచ మే 25 (వాయిస్ టుడే ప్రతినిధి): పాల్వంచ జనహిత ఫౌండర్ బేర.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పాల్వంచ మండల పరిధిలోని సారే కళ్ళు అనే గిరిజన ప్రాంతంలో పేదవారికి పౌష్టిక ఆహారము అలాగే నిత్యవసర సరుకులు పేద కుటుంబాలకు అందజేశారు. గత మూడు సంవత్సరాల నుండి మారుమూలలలో ఉన్నటువంటి గ్రామాలను వెతికి వారికి చలికాలం దుప్పట్లు ఎండాకాలం పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ వారివంతు సహాయం చేస్తున్నారు అలాగే ఆరోగ్యఖర్చుల నిమిత్తము కూడా కొన్ని గ్రామాల్లోకి వెళ్లి సేవ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి జనహిత ఫౌండర్ బేర శ్రీ లక్ష్మి ,నాజియా లావణ్య, మల్లేష్ , గ్రామ వార్డు నెంబర్ అజయ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## నాగార్జునసాగర్ ఎస్ఐ సతీష్‌ను సన్మానించిన పాత్రికేయులు

నాగార్జునసాగర్,మే 25 వాయిస్ టుడే: విజయపురి పట్టణ నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన సతీష్‌ను సోమవారం స్థానిక సీనియర్ పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు,స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరులు కుకుడాల మల్లికార్జునరావు, శ్యాంకుమార్,అప్పారావు లు నూతన ఎస్ఐని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.




## నిందితులను కఠినంగా శిక్షించాలి

**అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నర్సింగోజు నరేష్ కుమార్**

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, మే 25 : న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ హత్యకు నిరసనగా ఈ రోజు మేడిపల్లిలో ఉప్పల్ కోర్ట్ కాంప్లెక్స్ యందు న్యాయవాదుల ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, అత్యంత ఘోరంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నర్సింగోజు నరేష్ కుమార్, రాఘవ రెడ్డి, సత్యనారాయణ, పవన్, శ్రీనివాస్, వెంకట్ రాములు, రాధాకృష్ణ, శ్రీకాంతుడు, ప్రసన్న,శేఖర్,శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో 4.50కోట్లు అవినీతిపై ఎన్ని సార్లు పిర్యాదు చేసిన చర్యలు శూన్యం

**డాక్టర్ కృష్ణ ప్రశద్,డాక్టర్ నవీన నుండి 4.50 కోట్లు రికవరీ చేయాలి**

**ఏఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**

కరీంనగర్, మే 25(వాయిస్ టుడే): జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆసుపత్రి కొనుగోళ్లలో జరిగిన అవినీతిలో భాగస్వామ్యమైన డాక్టర్లు డాక్టర్ కృష్ణ ప్రశద్,డాక్టర్ నవీన మరియు ఇతర డాక్టర్లపై వచ్చిన ఆరోపణలతో 2023 లో అప్పటి డీఎం,ఎచ్వో డాక్టర్ లలితదేవి ఇచ్చిన రిపోర్టుపై ఇప్పటివరకు చర్యలు తీసుకోవడం లేదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ కలెక్టర్ కు పిర్యాదు చేశారు.ఆయన మాట్లాడుతూ డాక్టర్లపై విచారణ పేరుతో కాలయాపన చేయడం సరైంది కాదనీ అన్నారు.అవినీతి అధికారులను ఇప్పటికి అదే స్థానంలో కొనసాగించడం సిగ్గుచేటనీ అన్నారు. ఇప్పటికైనా సదరు డాక్టర్లపై చర్యలు తీసుకుని అవినీతికి పాల్పడిన సొమ్ము 4.5 కోట్లు రికవరీ చేయాలని ఆయన డిమాండు చేశారు.



## మల్లాపూర్, మాన్వాడ, కొత్తపేట గ్రామాల్లో కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్‌కు సన్మానం

బోయినపల్లి మే 25 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ను మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆశీస్సులతో బాధ్యతలు చేపట్టిన సువీన్ యాదవ్ మొదటిసారి మండల అధ్యక్షులు గా అయిన సందర్భంగా ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమాల్లో రామిడి శ్రీనివాస్, కార్పొరేటర్ నర్సింగం పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత విద్యావంతుడు, నిబద్ధత కలిగిన యువ నాయకుడు సువీన్ యాదవ్ నేతృత్వంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యే గారికి, నిరంతరం అండగా నిలుస్తున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ మండల అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్,మే 25(వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెప్మా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమం కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మెప్మా విభాగానికి సంబంధించిన ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి నగర పాలక సంస్థ ముందుంటుందని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నగర పాలక సంస్థ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేసే దిశగా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో మహిళా బిల్లుకు ఆమోదం లభించి మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మరింత భాగస్వామ్యం అయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా అభివృద్ధే దేశ అభివృద్ధికి పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, డీడబ్ల్యూఓ సరస్వతి, కార్పొరేటర్లు, అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## యూనియన్ బ్యాంకులో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో మే 25: నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ లో సోమవారం సైబర్ నేరాలు, ఓటీపీ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పోలీసు అధికారి ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నాగిరెడ్డిపేట ఉప నిరీక్షకుడు ఐ.ఏ. భార్గవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ సంఖ్య 1930కు సమాచారం అందించాలని సూచించారు. బ్యాంకు అధికారులు లేదా పోలీసు అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ వివరాలు అడగరని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయాలని తెలిపారు. పోలీసు కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, శేషరావు, పోలీసు సిబ్బంది ప్రభాకర్, సాయిలు పాటలు, మాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి షీ టీమ్ సిబ్బంది శ్రీశైలం, సుప్రజ, బ్యాంకు మేనేజర్ సాగర్ షిండే, బ్యాంకు సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఖాతాదారులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలు కాల్చొద్దు

### మండల వ్యవసాయ అధికారి వినోద్



వాయిస్ టుడే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో మే 25: పిట్లం మండల రైతులు వరి, జొన్న పంట అవశేషాలను కాల్చి భూమి సారాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీయవద్దని మండల వ్యవసాయ అధికారి వినోద్ సూచించారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి, భూమి సహజ సారవంతత తగ్గిపోతుందని తెలిపారు. అలాగే గాలి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. మంటలు అదుపు తప్పితే ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే ప్రమాదం ఉందన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా ట్రాక్టర్ల సాయంతో నేలలో కలియదున్నాలని సూచించారు. వేస్ట్ డీకంపోజర్ వినియోగంతో వ్యర్థాలు త్వరగా కుళ్ళిపోయి సేంద్రియ ఎరువుగా మారి నేల సారం, తేమ నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. దీంతో రసాయన ఎరువుల వినియోగం తగ్గి రైతులకు ఆర్థికంగా మేలు కలుగుతుందని చెప్పారు. "పంట వ్యర్థాలను కాల్చడం మానండి -- నేలలో కలియదున్ని భూమిని బంగారంగా మార్చండి" అని రైతులకు పిలుపునిచ్చారు.

# కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి


### ఉద్యమాలకు ఖిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం దురదృష్టకరం.

### గుంజపడుగు హరిప్రసాద్



కరీంనగర్,మే 25(వాయిస్ టుడే): ఉద్యమాలకు ఖిల్లా అయినా కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం సిగ్గుచేటని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ నగరంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణ ఉద్యమకారులు ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని జంక్షన్ అభివృద్ధి పేరుతో తొలగించిన నగరపాలక సంస్థ అధికారులు మళ్లీ ఆ విగ్రహాన్ని ఇప్పటి వరకు ప్రతిష్టించే ప్రయాణం చెయ్యలేదు. తెలంగాణ తల్లి విగ్రహం మన సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక అలాంటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠ చేస్తాలేరు అంటేనే ఈ పాలకులకు మన సంస్కృతి మీద ఎంతటి నిర్లక్ష్యం ఉందో అర్థం అవుతుంది అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కరీంనగర్ నగరంలో ఏర్పాటు చేయకపోతే ఉద్యమాన్ని మరింతగా బలోపేతం చేసి ప్రభుత్వానికి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల శక్తి ఎమిటో తెలియజేస్తామని టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చంటి శ్రీనివాస్, బుడిగె పర్వారం గౌడ్, పిన్నింటి సంగీత రెడ్డి, జంగ అపర్ణ, కంతాల రోజారెడ్డి, కొలిపాక గౌతమి, కుసుంబా మంజుల, అసియా సుల్తానా, ఎండీ హుస్సేన్, గర్శకుర్తి విద్యాసాగర్, బానాల కుమారస్వామి, ఎండీ రజీ, బసవేణి రాజేందర్, పుసాల పవన్, రంగరవేణి అకాష్, మడిపెల్లి వినీత్, పూసాల రణధీర్, ఉంలేగుల నరేష్, సిపెల్లి వెంకటేష్, గువ్వ శ్రీనివాస్, ద్యావేర మహేష్, కొత్తపల్లి తిరుపతి, కొరిమి పద్మ, గాజుల నవ్య, కుతాడి రజిత, ఐలా ప్రసన్న, పల్లె శారద, గుంజపడుగు పవన్ కుమార్, ద్యావ శారద, గాజర్ల కళ్యాణి పాల్గొన్నారు.

## బిజెపి ఎస్.టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గుగులోతు శ్రీకాంత్ నాయక్



కరీంనగర్,మే 25(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ ఎస్ టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గుగులోతు శ్రీకాంత్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. ఈసందర్భంగా శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తిరిగి రెండోసారి బాధ్యతలు అప్పగించడానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఎస్టి మోర్చా బలోపేతానికి, బిజెపి విధానాలను, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పథకాలను గిరిజన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడానికి డానికి శాయ శక్తుల కృషి చేస్తానని శ్రీకాంత్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.

## ఆత్మ కమిటీ మెంబర్‌గా గుడి శ్రీనివాస్ రెడ్డి

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాస్



బోయినపల్లి మే 25 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి మండలం తడగొండ కు చెందిన గుడి శ్రీనివాస్ రెడ్డి ఆత్మ కమిటీ మెంబర్ గా నియమితులు అయిన సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు ఇస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మన బోయిన సువిన్ యాదవ్, సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్, నాయకులు వన్నెల రమణారెడ్డి, ఉప సర్పంచ్ చెపూరి వెంకటేష్, నాయకులు మొహమ్మద్ ఉన్నారు.

## జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం కార్పొరేషన్ మే-25 (వాయిస్ టుడే): జిల్లాలో తీవ్ర ఎండలు, వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున, ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు.

వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని, పలుచటి, లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. భారీ భోజనాలు, మద్యం, కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని, చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు. వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చెమట ఆగిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి, చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## ఖాదర్ బాబాకు ఎంపీజే బృందం శుభాకాంక్షలు

ఖమ్మం , మే 25( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన మహమ్మద్ ఖాదర్ బాబాను మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) జిల్లా బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో సభ్యులు ఖాదర్ బాబాను వారి కార్యాలయంలో కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీజే నాయకులు మాట్లాడుతూ, మహమ్మద్ ఖాదర్ బాబా ప్రజాసేవా దృక్పథంతో గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నాసర్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఎంఏ గఫార్, జిల్లా కోశాధికారి ఎండి హకీమ్, కార్యదర్శులు ఎండి రజబ్ అలీ, ఎస్డీ రఫీక్, మీడియా ఇంచార్జ్ టి ఎస్ చక్రవర్తి, సభ్యులుఎండి మహమూద్, షర్ఫుద్దీన్, చోటు భాయ్, ఎండి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌ల కోసం పోటెత్తిన లబ్ధిదారులు

### కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా




ఖమ్మం , మే 25 (వాయిస్ టుడే): అర్హులైన కొత్త లబ్ధి దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం నూతన పెన్షన్ లు ఇవ్వాలని, పెన్షన్ ను 2016 రూపాయలు నుంచి 4016 రూపాయలు పెంచి ఇవ్వాలని, ఖమ్మం నగరంలో పెంచిన ఆస్తి పన్నులు వెంటనే తగ్గించాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ డిమాండ్ చేశారు. కొత్త లబ్ధి దారులకు కొత్త పెన్షన్ లు ఇవ్వాలని, ఎన్నికల హామీలు అమలుపరచాలని, ఖమ్మం నగర ప్రజలపై వేసిన ఇంటి టాక్స్ లు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జూవీ పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది అర్హులు తమకు కొత్త పెన్షన్ లు ఇవ్వాలని కోరుతూ ధర్నా కు హాజరుఅయ్యారు ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా అధికారానికి దూరంగా వుండి, ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో మాత్రం ప్రజల పట్ల గత ప్రభుత్వ ఎలా వ్యవహరించిందో ఈ ప్రభుత్వం కూడా ప్రజల పట్ల అలాగే వుంటుంది అని, ఇలా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఈ ప్రభుత్వాన్ని కూడా అధికారం దింపడం ఖాయం అని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అహంకారంగా వుండి ప్రజా సంక్షేమం పట్ల ఉదాసీనత గా వుంటే తెలంగాణ ప్రజలు అధికారం దింపడం ఖాయం అని హెచ్చరించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు ఫలితంగా సగటు మనిషి జీవితం రోజు రోజుకు ఆర్థిక దిగ్బంధం లోకి వెళ్లి అప్పులు పాలు అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రోజూ పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు మోడీ భవితవ్యం పెంచుతుంది అని విమర్శించారు. ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ 2000 రూపాయలు నుంచి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వారికి నూతన పెన్షన్ లు ఇస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఎక్కడ లేని విధంగా ఖమ్మం నగర ప్రజలపై ఇంటి పన్నులు భారాలు వేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు సంస్థకు ఇచ్చి అడ్డగోలుగా ఇంటి టాక్స్ లు వేశారు అని దుయ్యబట్టారు. ఇంటి టాక్స్ లు తగ్గించకపోతే దశల వారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పింఛన్ల వెరిఫికేషన్ పేరుతో అర్హత వున్న తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఒకే సారి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో అనేక ప్రజా సమస్యలపై జిల్లా మంత్రి, కమిషనర్ దృష్టి సారించాలి అని సరళ డిమాండ్ చేశారు. అనంతం డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాస రావు, మెరుగు సత్యనారాయణ,

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**